## రేవంత్‌తో ఒరిగేదిలేదు..

**ఎన్నికల ప్రచారంలో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి**

# కాంగ్రెస్‌తో బాగుపడేది లేదు..



అప్పాయిపల్లి గ్రామంలో జన సందోహం నడుమ మంత్రి మహేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

- ఎన్నికల్లో వచ్చే నాయకులు కావాలా.. ప్రజల్లో ఉండే నాయకుడు కావాలా..
- ప్రజా సంక్షేమాన్ని కోరుకుందాం.. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేద్దాం..

కొడంగల్, నవంబర్ 1 : కాంగ్రెస్‌తో రాష్ట్రం బాగుపడదు.. రేవంత్‌తో ఒరిగేదేమీ లేదని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, భూగర్భజల, గనుల శాఖామాత్యులు పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెతో కష్టాలు తప్పవనేది నిజమని, పక్క రాష్ట్రం కన్నడ ప్రజల ఇబ్బందులను చూస్తే అర్థం అవుతుందని పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు కావడం లేదని, కరెంటు కోతలతో చీకటిని అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. అటువంటి కష్టాలను తెలంగాణ ప్రజలు కొనితెచ్చుకోవద్దని, ఎన్నికల్లోనే అప్రమత్తంగా ఉంటే ఈ ప్రమాదాన్ని నివారించుకోవచ్చని సూచించారు. కాంగ్రెస్ ఇస్తున్న 6 గ్యారెంటీలు గతంలోని 60 సంవత్సరాల పాలనలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలును చూసి కాంగ్రెస్ కళ్లు తెరిచిందన్నారు. బీఆర్‌ఎస్ పథకాలను కాపీ కొడుతూ అంతకంటే రెట్టింపు అన్నట్లుగా నోటికి వచ్చిన వాగ్దానాలు చేసి ప్రజలకు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు మంత్రి ఆరోపించారు.

### 5 సంవత్సరాల్లో నియోజకవర్గ అభివృద్ధి

గతంలో 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి ఎటువంటి మేలు చేశాడో ప్రజలు రేవంత్‌ను ప్రశ్నించాలని మంత్రి కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తాను చేశానని గొప్పలు చెప్పుకొంటున్నారని, ఆయన నియోజకవర్గానికి చేసింది ఏ ఒక్కటి కూడా లేదన్నారు. 2018 ఎన్నికలకు ముందు నియోజకవర్గం అన్నింటా వెనుకబడినట్లుగా ఉండేదని, పట్నం నరేందర్‌రెడ్డి గెలిచిన 5 సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి కొడంగల్ రూపురేఖలను మార్చినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో అధికారం కోసం కొట్టుకునే నాయకులు మాత్రమే ఉన్నారని, బీఆర్‌ఎస్‌లో ప్రజా సంక్షేమానికి, ప్రజా అభివృద్ధికి బాసటగా నిలిచే నాయకులు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతిపక్షాల మోసపూరితమైన మాటలు విని సంక్షేమాన్ని దూరం చేసుకోవద్దని, ఆ తరువాత కన్నడ ప్రజల మాదిరిగా బాధపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులని, ఎవరి ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందనేది గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధికి అండగా నిలువండి, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో పట్నం నరేందర్‌రెడ్డిని మరోమారు ఎమ్మెల్యేగా, సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడో సారి సీఎంను చేయాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 5న ఆమనగల్లుకు మంత్రి కేటీఆర్ రాక

- 50 వేల మందితో భారీ బహిరంగ సభ
- సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- 3వ వారంలో కల్వకుర్తిలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ

ఆమనగల్లు, నవంబర్1 : శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 5న మధ్యాహ్నం 2 గంటలకు ఆమనగల్లులో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు రానున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆమనగల్లులో సభ నిర్వహించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి గోలీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 7 మండలాలు, 2 మున్సిపాలిటీల నుంచి దాదాపు 50 వేల మంది పాల్గొంటారని తెలిపారు. సుమారు 1000 మంది వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో కేటీఆర్ సమక్షంలో చేరుతారన్నారు. నియోజకవర్గంలోని కొంత మంది నాయకులు డబ్బులకు ఆశపడి పార్టీ మారారని.. కార్యకర్తలు పార్టీ మారలేదని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. రాబోయే ఎలక్షన్‌లో విపక్ష పార్టీలకు తగిన గుణపాఠం చెప్పటం ఖాయమన్నారు. నవంబర్ మూడవ వారంలో కల్వకుర్తిలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



సభా స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, పక్కన ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి

కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ గిరియాదవ్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, రై.స.స అధ్యక్షుడు నారాయణ, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు అర్జున్‌రావు, పత్యానాయక్, ఎంపీటీసీ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఖలీల్, జహంగీర్, శంకర్, అల్లాజీ, సాయిలు, ఏఎంసీ డైరెక్టర్లు సుభాష్, రమేశ్‌నాయక్, పరమేశ్, కృష్ణ, యువజన విభాగం నాయకులు ఎనుమల్ల రమేశ్, ప్రసాద్, కిరణ్, సతీష్, విక్రం, కంబాలపల్లి రమేశ్, రంజిత్, రామలింగం, హైమద్, జంగయ్య, ప్రవీణ్, మైసయ్య, వెంకటయ్య, దేవేందర్, వెంకటాపురం శివ, గణేశ్, జంతుక శివ ఉన్నారు.



మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షుడు బంటు రమేశ్ తదితరులు

# అభివృద్ధికి పట్టం కట్టండి

**నా బలం.. బలగం.. నియోజకవర్గ ప్రజలే.. మంత్రి సబితారెడ్డి**

బడంగ్‌పేట్, నవంబర్ 1 : బీఆర్‌ఎస్‌ను ఆదరించి అభివృద్ధికి పట్టం కట్టాలని, తన బలం.. బలగం.. నియోజకవర్గ ప్రజలేనని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడకు చెందిన బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షుడు బంటు రమేశ్ తన అనుచరులతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి మహిళల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. మంత్రికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అఖండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచకుండా.. తిరిగి ఎన్నికల ఫలితాలు రాగానే ధరలు పెంచుతుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోనే కాకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేది ఒక్క కేసీఆరే అని తెలిపారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్‌ను రూ.400లకే అందజేస్తామన్నారు. మహేశ్వరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగాలంటే తిరిగి బీఆర్‌ఎస్ పార్టీ గెలవాలన్నారు. నియోజకవర్గంలో సబితమ్మ బలగాన్ని చూసి మహేశ్వరం సీటు కోసం ప్రతిపక్ష పార్టీలు ఢిల్లీలో చర్చిస్తున్నాయన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఆదరించి మరో సారి మీ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.

### రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు

ఈ 30 రోజులు తన కోసం పనిచేస్తే.. ఐదు సంవత్సరాలు మీ కోసం సేవ చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రైతు బీమాలాగ 93 లక్షల మందికి కేసీఆర్ బీమా కల్పించనున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే మహిళలకు రూ.3000 ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ప్రతి గడపకు రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. శంషాబాద్ నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు రూ.6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడుతామని ఆమె తెలిపారు. మరో హైటెక్ సిటీగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణగా మారిందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ భవాని, కౌన్సిలర్లు రవినాయక్, లావణ్య, తేజస్విని, సుమన్, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామ్యూల్ రాజు, నాయకుడు సురేశ్ పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి

## పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి**

వికారాబాద్, నవంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ శిక్షణ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పీవోలు, ఏపీవోలకు పోలింగ్ ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా సమర్థవంతంగా పని చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్‌ను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధానాన్ని తెలుసుకోవాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే మాస్టర్ ట్రైనీస్‌ను సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ వసతులను సమకూర్చుకోవాలని తెలిపారు. బాధ్యతాయుతంగా పోలింగ్ విధులను నిర్వహించాలని, ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు వికారాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి చక్రపాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన ఎన్నికల అధికారులు, సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ముమ్మరంగా తనిఖీలు

**81 కేసులు.. రూ.1,77,98,061 సీజ్**

వికారాబాద్, నవంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ జిల్లాలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని ఎస్పీ కోటిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెక్‌పోస్టుల వద్ద, ప్రధాన రహదారుల వద్ద పెద్దఎత్తున వాహనాల తనిఖీలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 81 కేసులు నమోదు కాగా.. రూ.1,77,98,061 లను సీజ్ చేసినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు.

## రూ.4 లక్షలు స్వాధీనం

దోమ, నవంబర్ 1 : ఇద్దరు మహిళల నుంచి రూ.4 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు దోమ ఎస్సై రవిగౌడ్ బుధవారం తెలిపారు. దోమ మండల పరిధిలోని పాలేపల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో దోమ నుంచి పాలేపల్లి వైపునకు వస్తున్న బైక్‌ను నడుపుతున్న మోత్కూర్ గ్రామానికి చెందిన మాదాసు మహిపాల్, వెనకాల కూర్చున్న కమలమ్మ, రాములమ్మలను చెక్ చేయగా ఇద్దరి వద్ద చెరో రూ.2 లక్షలు లభించాయి. ఆ డబ్బులకు సంబంధించిన సరైన ఆధారాలు చూపించకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి నగదును తీసుకువెళితే ఆ డబ్బును స్వాధీనం చేసుకుంటామన్నారు.



స్వాధీనం చేసుకున్న డబ్బును చూపిస్తున్న ఎస్సై